ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 202
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం 03-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



2లో

# అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్

- పౌష్టికాహారం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు
- అంగన్వాడీ కేంద్రాలకు చూడముచ్చటైన డిజైన్
- దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు
- ట్రాన్స్జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

# మల్లికార్జున ఖర్గే, జైరాం రమేశ్ లకు నితిన్ గడ్కరీ లీగల్ నోటీసులు



**జయభేరి, న్యూ డిల్లీ, మార్చ్ 2:**

కాంగ్రెస్ నేతలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లీగల్ నోటీసులు పంపారు. ఓ ఇంటర్వ్యూలో తాను మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను వక్రీకరించి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సీనియర్ నేత జైరాం రమేశ్ లకు నితిన్ గడ్కరీ లీగల్ నోటీసులు పంపించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఓ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 19 సెకన్ల క్లిప్పింగ్ను కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. గ్రామస్థులు, పేదలు, కూలీలు, రైతులు సంతృప్తికరంగా లేరు. గ్రామాల్లో మంచి రోడ్లు లేవు, తాగునీరు, మంచి ఆసుపత్రులు, పాఠశాలలు అందుబాటులో లేవు అంటూ గడ్కరీ వీడియోలో అన్నారు. అయితే, కాంగ్రెస్ షేర్ చేసిన ఆ వీడియో క్లిప్పై గడ్కరీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యల గురించి తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ ఈ పోస్ట్ పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భం ఉద్దేశాన్ని బయటపెట్టకుండా అర్థం మారేలా ఆ క్లిప్పింగ్లో మార్పులు చేశారని మండిపడ్డారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు, నన్ను కించపరిచేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారని అన్నారు. ఈ మేరకు తన లాయర్ ద్వారా ఖర్గే, జైరాం రమేశ్కు లీగల్ నోటీసులు పంపినట్లు చెప్పారు. నోటీసులు అందిన 24 గంటల్లో ఆ వీడియో క్లిప్పు డిలీట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు రోజుల్లో తనకు రాతపూర్వకంగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# టీఎంసీ అంటే 'తూ, మైన్ ఔర్ కరప్షన్ అభివర్ణించిన ప్రధాని మోదీ



**జయభేరి, కొలకత్తా మార్చ్ 2:**

పశ్చిమబెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అవినీతిపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. నదియా జిల్లాలోని క్రిష్ణనగర్లో శనివారం జరిగిన విజయ సంకల్ప సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన టీఎంసీ అంటే 'తూ, మైన్ ఔర్ కరప్షన్ (నువ్వు, నేను ఇంకా అవినీతి)' అని అభివర్ణించారు. సభకు వచ్చిన మిమ్మల్నందరినీ చూస్తుంటే వచ్చే లోక్సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400కు పైగా లోక్సభ స్థానాలు గెలువడం ఖాయమనిపిస్తోందని అన్నారు. అదేవిధంగా వచ్చే లోక్సభ ఎన్నికల్లో బీజేపీ పశ్చిమబెంగాల్లోని మొత్తం 42 సీట్లకు 42 సీట్లు గెలువాలని ప్రధాని మోదీ రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి లక్ష్యం నిర్దేశించారు. రాష్ట్ర బీజేపీ కలిసికట్టుగా పనిచేసి లోక్సభ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని పిలుపునిచ్చారు. అరాచకాలు, వారసత్వ రాజకీయాలు, విధ్వంసాలకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పర్యాయపదమని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే సందేశ్ఖాలి ఉదంతాన్ని ప్రధాని మోదీ లేవనెత్తారు. రాష్ట్రంలో మహిళలకు అండగా నిలువాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు. రాష్ట్రంలోని తల్లులు, చెల్లెల్లు న్యాయం కోసం అభ్యర్థిస్తుంటే ప్రభుత్వం వారి గోడును వినిపించుకోవడం లేదని మండిపడ్డారు. మహిళల సంక్షేమం పేరుతో ఓట్లు గుంజిన టీఎంసీ ఇప్పుడు మహిళలను ఏడిపిస్తోందని అన్నారు.



# మల్లారెడ్డికి బిగ్ షాక్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 2**

మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి అధికారులు షాక్ ఇచ్చారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో హెచ్ఎండీఏ లే అవుట్ లో ఆయనకు సంబంధించిన కాలేజీ రోడ్డును అధికారులు తొలగించారు. ఇక్కడ 2,500 గజాల భూమిని ఆయన ఆక్రమించి రోడ్డు నిర్మించారని ఆరోపణలున్నాయి. దీనిపై గతంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేశారు. తన కాలేజీ కోసమే అప్పట్లో మల్లారెడ్డి రోడ్డు వేసుకున్నారని ఆరోపించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూమి అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ మేరకు హెచ్ఎండీఏ స్థలం ఆక్రమణలపై కలెక్టర్ దృష్టి సారించారు. అక్రమంగా వేసిన రోడ్డును తొలగించాలని అధికారులను ఆదేశించగా.. ఆ రోడ్డును అధికారులు తొలగించారు. అయితే, తనను కావాలనే కొంత మంది టార్గెట్ చేశారని అన్నారు. ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని మండిపడ్డారు. హెచ్ఎండీఏ అధికారుల అనుమతి తీసుకునే అప్పట్లో కాలేజీకి రోడ్డు వేశామని స్పష్టం చేశారు. 2,500 గజాల స్థలానికి ప్రత్యామ్నాయంగా స్థలాన్ని మున్సిపాలిటీకి ఇచ్చామని చెప్పారు. కాలేజ్ రోడ్డు తొలగించడంతో 25 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బంది పడతారని అన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు



**జయభేరి, హైదరాబాద్, మార్చి 2**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు సమకూరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. జేఎన్ జేలో సభ్యులైన అన్ని పత్రికల, టీవీ, మీడియాకు చెందిన ప్రతినిధులు సచివాలయంలో సీఎంను కలిశారు. జేఎన్ జేకు కేటాయించిన ఇళ్ల స్థలాల అప్పగింత ప్రక్రియ 100 రోజుల్లోగా మొదలు పెడతానన్న హామీని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని సీఎం రేవంత్ అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టుల (జేఎన్ జే) హౌసింగ్ సొసైటీకి సంబంధించి ఇళ్ల స్థలాల అప్పగింతపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డితో సంస్థ ప్రతినిధులు చర్చించి ఓ ప్రణాళికతో తన దగ్గరకు వస్తే ఒక్క నిమిషంలోనే సంబంధిత ఫైలుపై సంతకం చేస్తానని సీఎం చెప్పారు. రాష్ట్రంలో

..మిగతాది 2 లో




# విజయ సంకల్ప యాత్ర ముగింపు సభలో ఈటల


**జయభేరి, హైదరాబాద్ :**

విజయ సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా అంబర్పేటలో నిర్వహించిన సభలో పాల్గొన్న ఈటల రాజేందర్. ఆయన మాట్లాడుతూ.. GHMC ఇప్పటికే బీజేపీ అడ్డా అని పేరు వచ్చింది. ఎక్కడికి వెళ్లినా.. జెండాలు ఏమైనా ఈ సారి మా ఓటు నరేంద్ర మోడీ గారికే అని చెప్తున్నారు. ప్రజలలో విశ్వాసం నింపిన నాయకుడు నరేంద్ర మోడీ. రాష్ట్రంలో అభివృద్ధికి నిధులు ఇచ్చింది కేంద్రం, కానీ కేసీఆర్ మాత్రం అన్నీ నేనే చేసిన అని చెప్పుకున్నారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశం అభివృద్ధి ఉందని భావించి రాష్ట్రాలకు నిధులు కేటాయించారు. కరోనా వచ్చినప్పుడు ఇతరదేశాల ప్రధానులు కంటతడి పెడుతుంటే మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ధైర్యం నింపడమే కాదు ఉచితంగా వాక్సిన్ అందించారు. కిషన్ రెడ్డిని నరేంద్రమోదీ ఎన్నుకుని నార్త్ ఈస్ట్రన్ స్టేట్స్ కి ఇన్చార్జ్ గా నియమించారు, సాంస్కృతిక శాఖ మంత్రిగా చేసారు. ఆయన ఆ పనుల్లో నిమగ్నం అయి ఉండడం వల్ల కొంత అందుబాటులో ఉండలేక పోవచ్చు. వరంగల్ లో దేవాలయాల అభివృద్ధి వారినాయకత్వంలో జరుగుతుంది. ఆయన నాయకత్వంలో మొన్న 8 అసెంబ్లీ స్థానాల్లో గెలిచాం. బి.ఆర్.ఎస్ కి ఓటు వేస్తే మురికికాలువలో వేసినట్టే, కాంగ్రెస్ కి ఓటు వేస్తే దేశంలో వారికి 40 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదు. ఈ దేశ అభివృద్ధి, భవిష్యత్తు బీజేపీతోనే సాధ్యం. దేశం సుభిక్షంగా ఉండాలన్న, సురక్షితంగా ఉండాలన్న కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి మీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# 2 కోట్లకు చేరనున్న హైదరాబాద్ జనాభా

7 మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల విలీనం

2లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్హెచ్ఎఫ్ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయో మెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12,315 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్ జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని అన్నారు. ఈరోజు సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ, మాతా శిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ శ్రీమతి క్రాంతి వెస్లీ, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమ విభాగం శ్రీమతి శైలజ, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 2 కోట్లకు చేరనున్న హైదరాబాద్ జనాభా

హైదరాబాద్ లోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేసి ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను.. హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ గా ఆవిష్కరించేందుకు సర్కారు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర రాజధాని శివారును ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకే వ్యవస్థగా విలీనం చేసేందుకు అధ్యయనం చేయాలని నిర్దేశించారు. HMDA పరిధిలో ఉన్న 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు కసరత్తు చేయాలని సూచించారు. అన్ని ప్రాంతాలను ఒకేసారి అభివృద్ధి చేసేందుకు విలీనం ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 150 డివిజన్లు ఉన్నాయి. కోటికి పైగా జనాభా ఉంది. 7 కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల్లో దాదాపు 60 లక్షల మంది వరకూ జనాభా ఉంటుందని అంచనా. విలీనం తర్వాత జనాభా 1.80 కోట్ల నుంచి 2 కోట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు వేస్తున్నారు. విలీన ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ గా ఒకటిగా ఏర్పాటు చేయాలా.? లేక తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణం ఇలా వేర్వేరుగా 4 సిటీ కార్పొరేషన్లుగా విభజించాలా.? అన్న అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. కాగా, హెచ్ఎండీఏ పరిధిని అన్ని వైపులా ఔటర్ రింగ్ రోడ్డు వరకూ విస్తరించాలని ఇటీవల సమీక్షలో నిర్దేశించారు. జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా ఏర్పడ్డ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో డివిజన్లకు నిధుల పంపిణీలో అసమానతలున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో లక్ష మందికి పైగా జనాభా ఉంటే, మరికొన్ని కార్పొరేషన్లలో డివిజన్లలో 30 వేల మంది మాత్రమే ఉన్నారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయిస్తే ఆయా ప్రాంతాల అభివృద్ధి ఒకే తీరుగా జరుగుతుందనేది అధికారుల అంచనా. నగర విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర వాటి కోసం భారీగా నిధులు వెచ్చించాలని వారు సీఎం దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పాటు చేసే కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లకు జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేయాలని.. దీనిపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. దాదాపు సమాన జనాభా ఉండేలా డివిజన్లను ఏర్పాటు చేయాలని.. నియోజకవర్గాల సరిహద్దులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. అందుకు అవసరమైన పునర్విభజన ప్రక్రియపై అధ్యయనం చేయాలని సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో రెండేళ్ల కిందట అక్కడి 3 మున్సిపల్ కార్పొరేషన్లను ప్రభుత్వం ఒకే కార్పొరేషన్ గా విలీనం చేసింది. అక్కడ అనుసరించిన విధానాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం పూర్తైన వెంటనే వాటికి ప్రత్యేకాధికారులను నియమించాలని, అన్నింటి పదవీ కాలం ముగిసిన తర్వాతే ఈ విలీన ప్రక్రియ ప్రారంభించాలని సీఎం రేవంత్ అధికారులతో సమాలోచనలు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వాటితో పాటు 30 మున్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. వాటి పాలకవర్గాల పదవీ కాలం మరో ఏడాది ఉంది. ఆ తర్వాతే ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు

ఏ సంస్థకు నామినేటెడ్ ఛైర్మన్ ను నియమించకుండా కేవలం మీడియా అకాడమీకే శ్రీనివాస్ రెడ్డిని ఛైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు.
జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి 16 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వమే నిజాంపేట, పేట్ బషీరాబాద్ లో 70 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని మీడియా ప్రతినిధులు సీఎం రేవంత్ కు తెలిపారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో సొసైటీకి స్థలాన్ని అప్పగించాలని.. సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా గత ప్రభుత్వ హయాంలో ఈ తీర్పు అమలు కాలేదని చెప్పారు. ఇప్పటివరకూ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని వారు వివరించారు. దీనిపై రేవంత్ స్పందించారు. జేఎన్ జేలో సభ్యులైన జర్నలిస్టులకే కాకుండా మిగిలిన జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీతో చర్చించి కార్యాచరణ రూపొందించాలన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతా కార్డులతో పాటు ఇతర సమస్యలపైనా దృష్టి సారించామని అన్నారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా స్థలాల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. దీంతో మీడియా ప్రతినిధులు వారికి కృతజ్ఞతలు తెలిపారు

# అనుమానాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం..

# రూ.500 సబ్సిడీ గ్యాస్ - అర్హత ఏంటి!?

**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించింది. ఈ నేపథ్యంలో మరో రెండు పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అదే 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ.... ఈ రెండు పథకాలపై ప్రజల్లో అయోమయం నెలకొన్న నేపథ్యంలో 'జయభేరి' అందిస్తున్న సమగ్ర విశ్లేషనే కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్....**



✍ జయభేరి, హైదరాబాద్ :

ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలనలోని ఆరు గ్యారెంటీ ల పథకాలని రెండు పథకాలు త్వరలో అమలు కాబోతున్నాయి... ఇప్పటికే రెండు పథకాలు అమలు అవుతున్న నేపథ్యంలో మరో రెండు అందులో సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం విద్యుత్ ఫ్రీగా అందించే పథకానికి శ్రీకారం చుట్టింది. అయితే సబ్సిడీ గ్యాస్ ను పొందడానికి అనేక ఇబ్బందులు ఉన్నాయా అనే విషయంపై ప్రజల్లో ఒక అలజడి రేకెత్తిస్తోంది.. తెల్ల రేషన్ కార్డు ఉండాలా? మహిళల పేరు మీదనే ఉండాలా? సంవత్సరానికి ఎన్ని గ్యాస్ సిలిండర్లకు సబ్సిడీ ఇస్తారు? అని విషయాలపై అనేక అనుమానాలు ప్రజల్లో నెలకొంటున్నాయి..
నిజానికి రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ఎలాంటి నియమ నిబంధనలు పెట్టిందో ఒకసారి చూద్దాం..
సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కావాలి అంటే మూడు సంవత్సరాల నుంచి ఆ గృహంలో ఎన్ని సిలిండర్లు వాడుతున్నారు అంచనా వేసుకొని సంవత్సరానికి గాను మూడు సిలిండర్లకు సబ్సిడీ అందిస్తుంది ప్రభుత్వం... అలాగని సంవత్సరంలో ఎన్ని పడితే అన్ని తీసుకుంటే సబ్సిడీని వర్తింపజేయదు...
ఇక మహిళల పేరు మీదనే ఉంటేనే మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీ దొరుకుతుందని ప్రతిపక్షాలు అనేక అనుమానాలను లేవనెత్తుతున్న ఈ తరుణంలో మహిళలకు మాత్రమే అనే మార్గదర్శకాలు ప్రభుత్వం ఎలాంటి నియమ నిబంధన పెట్టలేదు... అలాంటి నియమ నిబంధన ఏదీ లేదు మహిళ పేరు మీదనే ఉండాల్సిన అవసరం లేని లేదు.
ఇక సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందుకున్న తర్వాత ఇంటికి వచ్చిన గ్యాస్ సిలిండర్కు ఎంత చెల్లించాలి అనే విషయాన్ని ఒకసారి మనం పరిశీలిస్తే... కచ్చితంగా సిలిండర్ మనం బుక్ చేసుకున్నప్పుడు ఇంటికి వచ్చిన సిలిండర్ కి పూర్తి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత సబ్సిడీ డబ్బులు ఎకౌంట్లో 500 రూపాయలు పడే అవకాశం ఉంటుంది. అంతేకానీ ఇంటికి వచ్చిన సిలిండర్కు 500 రూపాయలు ఇస్తే సిలిండర్ ఇవ్వరు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలాగైనా పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని అటు బిజెపి ఇటు బిఆర్ఎస్ పార్టీలు ఏకంగా ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ చెక్కుచెదరకుండా ఎంపీ అభ్యర్థులను ఖరారు చేస్తూ ఇంకోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల అమలు కోసం నిత్యం కృషి చేస్తూనే ప్రజల మద్దతును కూడగొట్టుకునే విధంగా ప్రజా పాలనలో వాగ్దానం చేసిన ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది.
ఈ నేపథ్యంలో సబ్సిడీ గ్యాస్ పై ప్రజల్లో అనేక అనుమానాలు నివృత్తి చేసే విధంగా మార్గదర్శకాలను జారీ చేసింది. తెల్ల రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలంటూ పేర్కొంది ప్రభుత్వం. అయితే ఇక్కడే తెల్ల రేషన్ కార్డు లేని వాళ్ళ పరిస్థితి ఏంటి అనే ఆలోచన ఒక వాదన బలంగా వినపడుతోంది. తెల్ల రేషన్ కార్డు గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం అందివ్వలేదు అయితే దీంట్లో చాలామందికి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ అందదు అనే ఊహాగానాలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. అలాంటి సందేహం లేదంటూ ప్రజా పాలనలో కార్డు కోసం అప్లై చేసుకున్న వారు ఖచ్చితంగా కార్డు పొందిన తర్వాత సబ్సిడీ దొరుకుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మొట్టమొదలు సబ్సిడీని అందుకోలేకపోతున్నామని భావన వాళ్ళల్లో ఒక అలజడిని రేకెత్తిస్తోంది.
ఇక 200 యూనిట్లకు సంబంధించి మార్గదర్శకాలను అందించిన రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను అందించే దిశగా అడుగులు వేస్తోంది..దీనిపై అనేక అనుమానాలకు ప్రతిపక్ష పార్టీలు తెలంగాణలో రేకెత్తిస్తున్న ప్రజల్లో ఇలాంటి ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం పెద్దలు చెప్తున్నారు.. వాస్తవానికి 200 యూనిట్లు కాల్చే కుటుంబం పేద కుటుంబంగా గుర్తించింది ప్రభుత్వం. అంతకుమించి విద్యుత్ వినియోగాన్ని వాడుకుంటే దానికి తగినట్టుగా చార్జీలు వసూలు చేసే అవకాశం ఉంది. దీన్ని ఆసరాగా చేసుకొని పార్లమెంటు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని మోడీ ప్రభుత్వం భారత దేశంలో కొన్ని కొన్ని రాష్ట్రాల్లో ఉత్తరాదిలో పూర్తిగా వినియోగదారుల ఇంటిపై సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ఉదిత విద్య విద్యుత్తును అందించే ప్రయత్నం చేస్తోంది... లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ ద్వారా విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తున్నామంటూ సోషల్ మీడియాలో బిజెపి ప్రభుత్వం అధికారం కోసం వాడుకునే ఒక పావుగా మారిపోయింది.
మొత్తానికి తెలంగాణలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లకే సబ్సిడీ దొరుకుతుందనే వాదనకు బలాన్ని చేకూర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా తెలరేషన్ కార్డు ఉండాలి అంటూ విధి విధానాల్లో పేర్కొనడంతో తెలంగాణలో గత ప్రభుత్వంలో పదేళ్ల నుండి తెల్ల రేషన్ కార్డు రాకుండా బాధపడ్డ వాళ్లందరూ కొంత అసయనాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పుకు మేం బలవుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డి ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం మరో విధంగా నియమ నిబంధనలను సడలింపు చేయాలని కోరుకుంటున్నారు...



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత



# గ్రామీణ తాగునీటి సరఫరాపై మంత్రి సీతక్క సమీక్ష

✍ జయభేరి, హైదరాబాద్:

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం నాడు గ్రామీణ తాగునీటి సరఫరా పరిస్థితి పై పూర్తిస్థాయి సమీక్ష జరిపారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాగునీటి వనరులైనటువంటి రిజర్వాయర్ల వారీగా ప్రస్తుతం ఉన్న నీటి నిలువలపై సమక్షించారు.
రిజర్వాయర్లు మరియు నదుల వంటి తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.
గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలు, ఆవాసాలు, తండాలు, గుడాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు.
ప్రత్యేకంగా పూర్వపు అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని పంపు సెట్ల సమస్యను త్వరితంగా పరిష్కరించి వేసవిలో ఎటువంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. పైపులైన్లు పగిలిపోయిన లీకైన వెంటనే వాటిని సరిదిద్దు నీటి సరఫరాను అదే రోజు పునరుద్ధరించాలి ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని ఆదేశించారు.
ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ లో తాగునీటి అవసరాల నిమిత్తం ప్రతి నియోజకవర్గంలో ఒక కోటి రూపాయలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయి అవసరాలను గమనించి జాగ్రత్తగా వినియోగించుకోవాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు.
ఈ వేసవిలో తరచూ సమీక్షలు నిర్వహించాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు.
చీఫ్ ఇంజనీరింగ్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలి. మండల స్థాయి మిషన్ భగీరథ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంజనీరింగ్ చీఫ్ కృపాకర్ రెడ్డి తో పాటు ఇతర మిషన్ భగీరథ చీఫ్ఇంజనీర్లు,సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# రాజకీయాలకు గౌతమ్ గంభీర్ గుడ్ బై



✍ జయభేరి, న్యూఢిల్లీ, మార్చి2:

క్రికెటర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ లోక్సభ ఎన్నికల ముందు సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈస్ట్ ఢిల్లీ నుంచి ఎంపీగా ఉన్న ఆయన ట్విటర్ వేదికగా ఈ విషయం వెల్లడించారు. క్రికెట్పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని స్పష్టం చేశారు. అందుకే రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ఈ పోస్ట్లో ట్యాగ్ చేశారు. ఇన్నేళ్ల పాటు ప్రజలకు సేవలు అందించేందుకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. "రాజకీయ విధుల నుంచి తప్పుకునేందుకు అనుమతినివ్వాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాని కోరాను. ఇకపై పూర్తి స్థాయిలో క్రికెట్పైనే దృష్టి పెట్టాలనుకుంటున్నాను. ఇన్ని రోజుల పాటు ప్రజలకు సేవలందించేందుకు నాకు అవకాశమిచ్చారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు. జైహింద్" గౌతమ్ గంభీర్, మాజీ బీజేపీ ఎంపీ. 2019 మార్చిలో గౌతమ్ గంభీర్ బీజేపీలో చేరారు. అప్పటి నుంచి ఢిల్లీలో ఆ పార్టీకి కీలక నేతగా ఎదిగారు. 2019 లోక్సభ ఎన్నికల్లో ఈస్ట్ ఢిల్లీ నుంచి ఎంపీగా పోటీ చేసి 6 లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. ఈ సారి కూడా ఆయన ఎన్నికల బరిలోకి దిగుతారనుకుంటే... ఉన్నట్టుండి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు.మరి కొద్ది రోజుల్లోనే IPL సందడి చేయనుంది. ఇప్పటికే కోల్ కత్తా నైట్ రైడర్స్ కి కొత్త మెంటార్గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు తీసుకున్నారు. హెడ్కోచ్ చంద్రకాంత్ పండిట్తో కలిసి టీమ్కి సలహాలు సూచనలు ఇవ్వనున్నారు. 201117 మధ్య కాలంలో గౌతమ్ గంభీర్ KKRకి కేప్టెన్గా ఉన్నారు. 2012,2014లో టైటిల్ కూడా గెలిచింది కోల్కత్తా టీమ్.

# హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువు గుర్రపు డెక్కన్ తొలగిస్తాం

- ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గుర్రపు డెక్కన్ తొలగిస్తాం : ఎమ్మెల్యే బండారి

✍ **జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ లో ని హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ వైపు ఉన్న నాచారం చెరువులోని గుర్రపు డెక్కను తొలగించే పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని పలు చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించాలని చేసిన ప్రస్తావనకు వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగించే పనులను చేపట్టడం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





ముదిరాజ్ తో కలిసి జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులకు చెరువులోని గుర్రపు డెక్కన్ తొలగించాలని, డ్రోన్ ద్వారా సమయానుసారం స్ప్రేయింగ్ చేయించి దోమల బెడద నుంచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం AE నరేష్‌రెడ్డి, వారి సిబ్బంది, హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్, బి ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, జి ఎస్ కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామానుజన్, ఫార్కక్, ఫోటో బాలు, MD షఫీ, MD హనీఫ్, MD గౌస్, బాలు, శ్యామ్, మొదలగువారు పాల్గొన్నారు.



# దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు నిర్వహణ

✍ **జయభేరి, ఇల్లందు సింగరేణి :**

ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం నందు క్రీ.శేషులు దుద్దిల్ల శ్రీపాతి రావు మాజీ శాసనసభ స్పీకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్ ఓ టూ జియం మల్లారపు మల్లయ్య హాజరై నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దుద్దిల్ల శ్రీపాతి రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా వ్యవహరించాలని, వారు ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడలో జన్మించారు. వారు మంథని నుండి మూడు పర్యాయాలుగా అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. వారి సేవలు అంకితభావం మరియు సేవకు పర్యాయపదంగా స్థితిస్థాపకతతో రాష్ట్ర రాజకీయాల కల్లోల జలాలను నావిగేట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు,మేనేజర్ ఐటి సుధాకర్,సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్,గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరాం,ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి యాదగిరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మిర్చి దొంగలు పట్టివేత



✍ **జయభేరి, టేకులపల్లి :**

మండలంలో ఇటీవల జరిగిన పలు ప్రాంతాలలో రైతుల మిర్చి కళ్ళల్లో మిర్చిని చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఇల్లెందు డిఎస్పి ఎన్. చంద్రభాను ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి 7:00 సమయంలో తడికలపూడి క్రాస్ రోడ్డు వద్ద స్థానిక ఎస్సై రవూఫ్ వాహన తనిఖీ నిర్వహించగా తడికలపూడి రోడ్డులో మిర్చి లోడ్ ఏసుకుని ఆటో ట్రాలీ వేగంగా టేకులపల్లి వైపు రావడంతో వాహనాన్ని ఆపి వాహన కాగి తాలు మిర్చి లోడు గురించి అడగగా తడబడినారు. వారిని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి విచారించగా కొత్తగూడెం పట్టణం గొల్లగూడెం చెందిన కోట రాంబాబు, మోకాళ్ళ కృష్ణ, దేవన బోయిన శ్రీనివాస్ గా గుర్తించారు. గత కొన్ని రోజులుగా తొమ్మిదో మైలు తండా, కోయగూడెం, తావూరియా తండా లలో రాత్రి కళ్ళలలో ఆరబోసిన మిర్చిని దొంగలించినట్లుగా తెలిపారు . వారి వద్ద 32 బస్తాల మిర్చి, 95 వేల రూపాయల నగదు, ఆటో ట్రాలీ, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు తొమ్మిదో మైల్ తండా వద్ద 20 బస్తాల మిర్చి దొంగలించి ఏన్కూరు మిర్చి మార్కెట్ నందు 1,20,000 అమ్మినారు . కోయగూడెంలో దొంగిలించిన 20వ బస్తాలు, తవుర్యా తండాలో దొంగిలించిన 12 బస్తాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు , నిందితులను రిమాండ్ కి పంపినారు. ఈ కార్యక్రమంలో సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై రవూఫ్, సిబ్బంది నరసింహారావు, భాను, రమణ, వీరయ్య, విద్యాసాగర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో ఎంఎస్ 3కి బదులుగా నూతన చట్టం చేయాలి



✍ **జయభేరి, టేకులపల్లి :**

5వ షెడ్యూలు ప్రాంతంలో జీవో ఎంఎస్ 3కి బదులుగా నూతన చట్టం చేసిన తర్వాతే మేఘా డీఎస్సీ నిర్వహించాలనీ టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడాతు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టికల్ 244(1) ప్రకారం గా ఐదవ షెడ్యూలు ప్రాంతంలో పైరా ఒకటి మరియు రెండులను అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక షెడ్యూల్ ట్రైబల్ కి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 3 నీ ప్రత్యేక చట్టం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేఘా డి ఎస్ సి ఉపాధ్యాయ పోస్టులలో జీవో ఎంఎస్3నీ అమలు పరచాలని డిమాండ్ చేశారు.

# సమత్సర పాటు ఇంటర్నెట్ ఉచితం



✍ **జయభేరి, కాప్రా :**

క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రైవేట్ సంస్థ డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి ఆద్వర్యంలో యల్లారెడ్డి గూడా ప్రాథమిక పాఠశాల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గోన్నారు. పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి, బ్యాగ్స్, నోట్ బుక్స్ , పెన్నులు, పెన్సిల్స్, చక్లెట్స్, రెండు కంప్యూటర్స్ అలాగె ఒక సమత్సర కాలం పాటు ఇంటర్నెట్ ఉచితముగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రైవేట్ సంస్థ వారి బృంద సభ్యులు BRS నాయకుడు నవీన్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతిష్, హరిదండ, ప్రశాంత్, రఘు, రోహిత్, సురేష్, శ్రీనివాస్, వీరేష్ అలాగే MPPS ఎల్లారెడ్డి గుడా ప్రధానోపాధ్యాయులు భగవత్ తదితరులు పాల్గోన్నారు.



# అంగన్వాడీలకు ఎండాకాలం సెలవులను ప్రకటించాలి

✍ **జయభేరి, ఇల్లందు :**

అంగన్వాడి టీచర్స్, ఆయాలకు ఎండాకాలం సెలవులను ప్రకటించాలని టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిడిపిఓ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ లక్ష్మీ ప్రసన్నకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలకు దాహార్తి తీర్చేలా నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు, స్టేషనరీ బిల్లులు, గ్యాస్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, కల్లేపల్లి మరియా, షేక్ ఫాతిమా, సిహెచ్ రాంబాయి, ఆలేటి సంధ్య, కుమారి, సుజాత, అరుణ, వెంకటమ్మ, శ్రీలత, సుభద్ర, సరిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గృహజ్యోతి పథకం

- లబ్ధిదారులకు జీరో బిల్లు అందజేసిన చైర్మన్ డివి



✍ **జయభేరి, ఇల్లందు :**

పట్టణంలో గృహజ్యోతి పథకం శనివారం నుండి ప్రారంభమైంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు జీరో బిల్లు జీరో బిల్లును అందజేసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వారిపై ఆర్థికభారం పడకుండా 200 యూనిట్ల జీరో బిల్లు హామీని నెరవేర్చమన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో సుమారు 5వేల కుటుంబాలకు గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని లబ్దిదారులు కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గృహజ్యోతి పథకం మున్సిపాలిటీలో ప్రారంభించేందుకు తనకు అవకాశం ఇచ్చిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈడి కోటేశ్వరరావు, ఏఏఓ గోవర్ధన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన కుమ్మరి సంఘం సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



✍ **జయభేరి, కాప్రా :**

శాలివాహన కుమ్మరి సంఘం సమస్యలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. శనివారం చర్లపల్లి డివిజన్ లో శాలివాహన కుమ్మరి సంఘం వారు పలు సమస్యలపై వినతిపత్రంని ఎమ్మెల్యేకి అందించటం జరిగింది. ఎమ్మెల్యే మాట్లడుతూ.. మట్టితో కుండలను చేయువానిని కుమ్మరి అంటారు. వీరి వృత్తిని కుమ్మరం అని అంటారు. ఈ వృత్తివారసత్వముగా వచ్చినది. దీనిని చేయుటకు తగిన అనుభవము ఉండవలెను. మట్టి గురించి అవగాహన, చేయుపనిలో శ్రద్ధ, కళాదృష్టి లాంటివి ఈ పనికి తప్పనిసరి. ఆలాగే శాలివాహన కుమ్మరి సంఘం వారికి ఏటువంటి సహయ సహకరములు కావాలన్న తప్పకుండ సహయం అందిస్తామనీ ఎమ్మెల్యే హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి ప్రెసిడెంట్ K.బాలరాజ్ , రవి, సురేష్, రాము, రాజు, బబ్లు, కిషోర్, భరత్, నరేందర్, బిఅర్ఎస్ నాయకులు బోసిగా రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# నేడు ఖమ్మంలో జరిగే మాహా ప్రదర్శన బహిరంగ ను జయప్రదం చేయండి

- ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి పిలుపు

✍ **జయభేరి, ఇల్లందు :**




ఈనెల 3, 4, 5 తేదీల్లో జరుగు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జెకె సివిల్, ఓసి సోలార్ రైస్ మిల్ మస్టర్ అడ్డాల వద్ద కార్మికుల జనరల్ బాడీ జరిగింది ఈ జనరల్ బాడీలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి జిల్లా నాయకులు వెంకన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ప్రజాపంథా రాజకీయాల వెలుగులో కార్మికులు కర్షకుల హక్కుల పరిరక్షణకై కార్మికుల వేతనాల పెంపుకై ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందని దానిలో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జాతీయస్థాయిలో ఏర్పాటు జరగటం శుభపరిణామని మూడు విప్లవ పార్టీల కలయిక కార్మిక వర్గానికి శుభపరిణామని రాబోయే రోజుల్లో కార్మిక పక్షాన అనేక ఆందోళన ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమిస్తామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సిన పాలక ప్రభుత్వాలు మొండిగా వివరిస్తున్నాయని కార్మిక హక్కులు కాలరాస్తూ ఉన్నాయని అన్నారు. కార్మిక కుల పరిరక్షణకై జీతాల పెరుగుదలకు ప్రజా సమస్యల పరిష్కారాంకై రాబోయే రోజుల్లో సిపిఐఎంఎల్ మాస్ లైన్ కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.నేడు ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభలో కార్మిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మేకల శీను, చారి, రాజేశ్వరి, మంజు లీల, తరుణ్, సైదా నరేష్, సంజీవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విలువలకు ప్రతిరూపం మాజీ స్పీకర్ శ్రీపాదరావు

- సింగరేణి తరపున ఘన నివాళులు అర్పించిన చైర్మన్, ఎండి శ్రీ ఎన్. బలరామ్

✍ **జయభేరి, ఇల్లందు :**




ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో శనివారం జరిగిన శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ శ్రీపాదరావు తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నత విలువలకు పట్టం కట్టిన తెలంగాణ ప్రాంత నేతగా ఆయన ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్) ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జే.ఆల్విన్, (ఈడి కోల్ మూమెంట్) జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) శ్రీ దేవేందర్ ఇంకా ఇతరులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ, కార్యాలయాల్లో కూడా శ్రీపాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# పేదవారికి ఆహారం అందించడం మరింత సంతృప్తి నిచ్చింది

- డా.యస్.ఎం. హుస్సేని (ముజీబ్)
- యం.ఎన్.జే. క్యాన్సర్ హాస్పిటల్లో 500 నుండి 600 ఇన్పేషెంట్ అటెండర్లకు పరిశుభ్రమైన ఆహారాన్ని ఏర్పాటు
- మూడుసార్లు పేదవారికి ఆహారం అందించడం మరింత సంతృప్తినిచ్చింది

✍ **జయభేరి, హైదరాబాద్ :**



అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ & టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.యస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో యం.ఎన్.జే. క్యాన్సర్ హాస్పిటల్లో 500 నుండి 600 ఇన్పేషెంట్ అటెండర్లకు పరిశుభ్రమైన ఆహారాన్ని ఏర్పాటు చేశారు. యం.ఎన్.జే.హాస్పిటల్లో ప్రత్యేకంగా నెలలో రెండుసార్లు లేదా మూడుసార్లు పేదవారికి ఆహారం అందించడం మరింత సంతృప్తిని, ఆశీర్వాదాలను ఇస్తుందని డాక్టర్ ముజీబ్ మీడియాతో అన్నారు. కుటుంబం, స్నేహితులు మరియు యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని అసాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, జిల్లా అసోసియట్ అధ్యక్షుడు కె.అర్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, సభ్యులు ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, వైదిక్ శస్త్ర, ఎంఎన్జే ఆస్పత్రి యూనిట్ సెక్రటరీ బి. శివకుమార్, కోశాధికారి శేఖర్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి,రోహిత్, హబీబ్ చావుష్ పాల్గొన్నారు.



## ఓం సాయి రామ్ అన్నపూర్ణ హోటల్స్ ను ప్రారంభం

**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలంలోని పోలేపల్లి ఎక్స్ రోడ్ లో ప్రారంభించిన ఓం సాయి రామ్ అన్నపూర్ణ హోటల్స్ నూతనంగా ఏర్పాటు శనివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాల నాయక్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఈ ప్రాంతంలో ఇబ్బంది పడకుండా ఆకలి తీర్చడం కోసమే స్వయం శక్తితో ఏర్పాటు చేసిన బ్రదర్స్ చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మారుమూల చందంపేట మండలంలోని వివిధ సంబంధించిన ప్రాంతంలో నిర్వాకులు నేనావత్ నారాయణ గణేష్ బ్రదర్స్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రజలకు అందుబాటులో వైకుట ధామం




**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ జనరల్ వైకుంతధామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శనివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ జనరల్ వైకుంత ధామంలో దాదాపు అంచనా వ్యయం సదరణ నిధులు 50 లక్షలతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. అతి త్వరలో ప్రజలకు అందుబాటులో కి వస్తుందనీ వైకుట ధామం లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తూన్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మున్సిపల్ AE నరేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోడుప్పల్ శ్రీకృష్ణ దేవాలయం పుష్కర మహోత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, కొత్త చందర్ గౌడ్



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ దేవాలయంలో పుష్కర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, 3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ముఖ్య అతిథులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో విద్యార్థుల ఘర్షణ

- ముగ్గురు పిల్లలకు తీవ్ర గాయాలు

**జయభేరి, మేడ్చల్:**


పేట్ బాషీరాబాద్ పియస్ పరిధిలోని కొంపల్లిలో గల శ్రీచైతన్య (కె 4) స్కూల్ లో ఘర్షణ జరిగింది. 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థుల మధ్య గొడవ తలెత్తింది. 10వ తరగతికి చెందిన ఏడుగురు విద్యార్థులు రాడ్లతో దాడికిపాల్పడ్డారు. ఘర్షణలో ముగ్గురు విద్యార్థుల తలలకు బలమైన గాయాలు అయ్యాయి. తలకు కుట్లు వేసి హస్టల్ కి హస్పిటల్ సిబ్బంది పంపివేసారు. తల్లిదండ్రుల పిర్యాదు ఇచ్చినా పోలీసులు కేసునమోదు చేయలేదు. సున్నితమైన అంశం పిల్లల భవిష్యత్ కు ఇబ్బంది కలుగుతుందని, స్కూల్ లో మాట్లాడుకోవాలని పంపినట్టు బాధిత విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ..

# మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమ నిర్మాణాల కూల్చివేతే

- పార్కు స్థలాన్ని కబ్జా చేశాడని ఆరోపణ
- స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

**జయభేరి, మేడ్చల్ :**

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనుకున్న మాజీ మంత్రి ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కమలనగర్ వెంచర్ లో ఉన్న పార్కు స్థలాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి తన సొంత ఇంజనీరింగ్ కళాశాలకు దారి కోసం కబ్జా చేసి రోడ్డు నిర్మిచడాని ఉన్న ఆరోపణల నేపథ్యంలో శనివారం ఉదయం జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ రాములు తన సిబ్బందితో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో చివర కూర్చున్నా అన్నీ అందుతాయి అన్నచందంగా ఒక వైపు బిఆర్ఎస్ ప్రభుత్వం అందులో మల్లారెడ్డి మంత్రి ఆపై గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి మల్లారెడ్డి బంధువు చైర్ పర్సన్ గా ఉండటంతో అనుకున్నదే తడవుగా పార్కు స్థలం కౌన్సిల్ తీర్మానం చేసి చకచకా రోడ్లు నిర్మాణం చేసి పార్కు స్థలాన్ని మల్లారెడ్డి సంస్థల ఆధీనంలోకి తీసుకున్నాడు. ప్రస్తుతం రాష్టంలో ప్రభుత్వం మరడటంతో మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమాలకు చెక్ పడుతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లారెడ్డి చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.



### పార్కు స్థలాన్ని మున్సిపాలిటీకి స్వాధీనం చేసుకున్నాం - కమిషనర్ రాములు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్ హెచ్ఎండీఏ లేఅవుట్ నెం 61/ఎస్ గ్రేటర్ ఎన్ 11, 2004 లోని పది గుంటల స్థలాన్ని మల్లారెడ్డి సంస్థల నుంచి స్వాధీనం చేసుకున్నామని గుండ్ల పోచంపల్లి కమిషనర్ రాములు తెలిపారు. గతంలో కౌన్సిల్ తీర్మానం ద్వారా ఈ స్థలాన్ని మల్లారెడ్డి ఇంజనీరింగ్ సంస్థలు స్వాధీనం చేసుకొని రోడ్డు వేసుకున్నాయని ప్రస్తుతం ఆ రోడ్డును పొక్లెయినర్ తో తొలగించామన్నారు. తిరిగి ఆ భూమిని మున్సిపాలిటీ కి స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.





**జిల్లా అధికారులు ఆదేశాలతో కూల్చివేత**

వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే మాజీ మంత్రి మల్లారెడ్డికి గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు జాలక్ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 388పి, 523పి, 524పి లో గల కమలనగర్ హెచ్ఎండీఏ లేఅవుట్ స్థలాన్ని ఆక్రమించి ఇంజనీరింగ్ కాలేజి కోసం రోడ్డు చేసుకున్నాడానే ఆరోపణలతో శనివారం ఉదయం మున్సిపల్ అధికారులు రోడ్డును కూల్చి వేశారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని మాజీ మంత్రి మల్లారెడ్డి పార్కు స్థలాన్ని కబ్జా చేసి రోడ్డు నిర్మిస్తున్నడాని గతంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హెచ్ఎండీఏ స్థలం ఆక్రమణపై మేడ్చల్ కలెక్టర్ దృష్టి పెట్టారు. హెచ్ఎండీఏ లేఅవుట్లో అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్డును తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో మల్లారెడ్డి కాలేజీ కోసం వేసిన రోడ్డును అధికారులు తాజాగా తొలగించారు.

# పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కు రూ.5.49 కోట్ల జరిమానా

- ఇప్పటికే పేటీఎంపై ఆర్బీఐ ఆంక్షలు
- తాజాగా పేటీఎంపై జరిమానా వడ్డించిన ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్
- మనీలాండరింగ్ వ్యతిరేక చట్టం నిబంధనలు ఉల్లంఘించిన అంశంలో జరిమానా : శివ శంకర్. చలువాది




ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆంక్షల సుడిగుండంలో చిక్కుకున్న ప్రముఖ పేమెంట్స్ పోర్టల్ పేటీఎంపై కేంద్రం జరిమానా వడ్డించింది. మనీలాండరింగ్ వ్యతిరేక చట్టం నియమనిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ఇండియా రూ.5.49 కోట్ల జరిమానా విధించింది. ఈ జరిమానాపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా నేరపూరితంగా నిధులు మళ్లించినట్టు వివరించింది. దీనిపై పేటీఎం ప్రతినిధి ఒకరు స్పందించారు. పేటీఎంకు సంబంధించి ఓ విభాగాన్ని రెండేళ్ల క్రితమే మూసివేశామని, దానికి సంబంధించిన అంశంలోనే తాజా జరిమానా విధించారని వివరించారు. ఈ విభాగానికి సంబంధించిన అన్ని వివరాలను ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కు సమర్పించామని తెలిపారు.

# ప్రతి పథకాన్ని సంఘానికి అందేలా కృషి చేస్తాం

- ప్రజా పాలనలో కుల సంఘాలకు న్యాయం చేయటమే లక్ష్యం
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. పీర్జాదిగూడ నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రజా పాలనలో కుల సంఘాలకు న్యాయం చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరిచిన ప్రతి పథకాన్ని వీరి సంఘానికి అందేలా కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నూతన కార్యవర్గం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మాచర్ల హరీష్, ఉపాధ్యక్షుడు శ్రీరాముల నరేష్, ప్రదనకార్యదర్శి సింగిరాల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేయికళ్ల రాజు, శ్రీరాముల నాగభూషణం, కోశాధికారి పగిడిపాల స్వామి, గౌరవ అధ్యక్షులు నాలపొగుల నర్సింహ, దశరద్ కోమరవెల్లి, సంఘం పెద్దలు మాచర్ల రవి, ఆర్గనైజర్స్ తాడూర్ రవీందర్, సతీష్ శనగపూల, వేములశ్రీనివాస్, సలహదారులు శ్రీనివాస్ జంపాల, కొత్వాల రవీందర్, సింగిరాల సంపత్, కొత్వాల బాలచందర్, బాలాజీ, గిరి, దినేష్, శ్రవణ్, కనకయ్య, రజనీకాంత్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిణులు, అధ్యాపకులు గుండ్లపోచంపల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష ఆవశ్యకత, కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆదునిక యుగంలో చదువుతో పాటు ఆంగ్ల భాషపై పట్టు కలిగి ఉండాలని భావ ప్రసరణ ప్రాముక్యం అవసరమన్నారు. అనంతరం కళాశాల విద్యార్థిణులు తయారు చేసిన చార్టులు, ఇతర సమాచారం పాఠశాల విద్యార్థులకు ఉపయోగకరంగా మారి వారిలో ఆసక్తి పెంపొందించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వైద్య శిబిరం


- వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ మాధావిలత




**జయభేరి, మేడ్చల్ :**

విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సామాజిక సృహ కలిగించడానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయని మల్లారెడ్డి మహిళ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి మెడికల్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత ప్రారంభించగా అనంతరం మల్లారెడ్డి గ్రూప్స్ లోని పలు కళాశాలలకు చెందిన 300 పైగా అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైద్యులు పలు పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య బృందం ఆరోగ్య సమస్యలు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ పవన్ కుమార్, డీన్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.






# మూవీభేరి


## ఆ పాత్ర కోసం...



విభిన్న కంటెంట్ ఉన్న చిత్రాల్లో నటించి డిఫరెంట్ నటుడు అని నిరూపించుకున్నాడు ఆయుష్మాన్ ఖురానా. ఈ బాలీవుడ్ బాబు కాల్షీట్లు ఇప్పుడు చాలా కాస్ట్‌లీ! వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్న ఆయుష్మాన్.. తనకు నెగెటివ్ రోల్స్ చేయాలని ఉందంటున్నాడు. 'ఇప్పటివరకు మంచి పాత్రలు ఎన్నో చేశాను. అయితే, అవన్నీ పాజిటివ్ రోల్సే! 'దమ్ లగాకే హయీషా..'లో ప్రకాశ్ తివారీ పాత్ర, 'చండీగఢ్ కరే ఆశికీ'లో మన్‌విందర్ ఇలా పక్కా పాజిటివ్ యాటిట్యూడ్ ఉన్న పాత్రలు ఎన్నో చేశాను. యాక్షన్ హీరోగానూ ప్రేక్షకులు నన్ను ఆదరించారు. అయితే, హార్డ్‌కోర్ నెగెటివ్ రోల్ చేయాలన్నది నా కల. ఇప్పటి వరకు ఎందుకో అలాంటి పాత్ర నా దగ్గరికి రాలేదు. వస్తే మాత్రం వదులుకునే ప్రసక్తే లేదు' అని చెప్పుకొచ్చాడు ఆయుష్మాన్. షోలే చిత్రంలో అంజాద్‌ఖాన్ చేసిన గబ్బర్‌సింగ్ పాత్రంటే అతనికి ఎంతో ఇష్టమట. 'ధూమ్ 3లో అమీర్ ఖాన్ చేసిన నెగిటివ్ రోల్ భలేగా ఉంటుంది. అలాంటి పాత్రలు నాకు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నా' అని మనసులో మాట బయటపెట్టాడు యంగ్‌హీరో ఆయుష్మాన్.

## నోటి దురుసు వీపుకు చేటు..

'నోటి దురుసు వీపుకు చేటు' అని పెద్దలు ఊరకే అనలేదు. పాపం తాప్సీ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉంది. పక్కవాళ్ల జీవితాల గురించి వ్యంగ్యంగా మాట్లాడి, లేని ఇక్కట్లను కొని తెచ్చుకుంది తాప్సీ. వివరాల్లోకెళ్తే.. ఆమె పెళ్లి గురించి గతంలో వార్తలొచ్చిన విషయం తెలిసిందే. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మాథిస్ బోతో ఆమె చాలారోజులుగా డేటింగ్‌లో ఉంది. ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రపంచానికి తెలియజేసింది కూడా. ఇదిలావుంటే.. కొన్నిరోజుల క్రితం ఓ ప్రైవేటు ఫంక్షన్‌లో తాప్సీని చూసిన అభిమానులు పెళ్లి గురించి ప్రశ్నలు సంధించారు. దానికి 'ముందు గర్భం దాల్చనీయండి.. తర్వాత కదా పెళ్లీ..?!' అంటూ వెటకారంగా స్పందించింది. ఈ వెటకారం వెనుక మర్మం లేకపోలేదు. అలియాభట్ పెళ్లికి ముందే గర్భం దాల్చింది. ఆ తర్వాతే వివాహం చేసుకుంది. నటి ఇలియానా కూడా సేమ్‌టుసేమ్. వారి వ్యక్తిగత జీవితాలపై పరోక్షంగా సైటైర్ వేస్తూ తాప్సీ ఇచ్చిన సమాధానమది. ఆ సమాధానమే ఇప్పుడు కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది తాప్సీకి. ఈ నెల 13న తాప్సీ, మాథిస్‌బో పెళ్లి చేసుకుంటున్నారనే వార్త సామాజిక మాధ్యమంలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో తాప్సీ ఆ వార్తను ఖండించింది. 'నా వ్యక్తిగత జీవితం గురించి ఎవ్వరికీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. భవిష్యత్తులో కూడా ఇవ్వను. ఈ గాలివార్తలు ఇక ఆపండి' అంటూ తన వ్యక్తిగత సోషల్‌మీడియాలో స్పందించింది తాప్సీ. అక్కడ్నుంచే ఈ అందాలభామకు తిప్పలు మొదలయ్యాయి. తను గతంలో ఇచ్చిన సమాధానాన్ని గుర్తుచేస్తూ.. 'ఇంకా గర్భం దాల్చలేదా?..' అని ఒకరు.. 'ఇంతకీ గర్భం ఎప్పుడు దాలుస్తావ్?..' అని మరొకడు ఇలా సెటైర్లమీద సెటైర్లు. ఆమె జోక్ ఆమెకే రివర్స్ తగలడంతో పాపం తాప్సీ మౌనాన్ని ఆశ్రయించింది. నోటి దురుసు వీపుకు చేటు అని ఊరకే అన్నారా..





## మేమంతా వాట్సాప్ ఫ్రెండ్స్!

ఇప్పుడు బాలీవుడ్‌లో బిజీగా ఉన్న నటీమణుల్లో ఒకరు సానియా మల్హోత్ర. చిన్నాపెద్దా సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నది. 'సామ్ బహదూర్' సినిమాలో కీలక పాత్ర పోషించింది. కామెడీ, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా ఇలా డిఫరెంట్ జానర్స్ ఎంచుకుంటూ తన నటనా ప్రయాణాన్ని పక్కాగా కొనసాగిస్తున్న సానియా కబుర్లు ఆమె మాటల్లోనే.. గతేడాది నేను నటించిన 5 సినిమాలు విడుదల అయ్యాయి. ఫలితాలు ఎలా ఉన్నా.. నటిగా మాత్రం నాకు మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా 'సామ్ బహదూర్' సినిమాలో నా వయసుకు మించిన పాత్ర పోషించే అవకాశం వచ్చింది. పరిణతితో నటించాల్సిన రోల్ అది. ఆ క్యారెక్టర్ కోసం చాలా హోమ్‌వర్క్ చేశాను. అందులో మానెక్ షా పాత్ర పోషించిన విక్కీ కౌశల్ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సినిమా చూశాక ఆనందంతో కన్నీళ్లు ఆగలేదంటే నమ్మండి. అందరూ ఎంతగానో మెచ్చుకున్నారు. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌తో నటించాలని అందరి డ్రీమ్. కెరీర్ తొలినాళ్లలోనే 'జవాన్' సినిమాతో నా కల నెరవేరింది. చిన్నప్పటి నుంచి ఆయన్ను చూస్తూ పెరిగాను. నేను ఢిల్లీలోనే ఉండేదాన్ని! సినిమాల్లోకి రాకముందు షారుఖ్ కూడా ఢిల్లీలోనే ఉండేవారు. ఢిల్లీ అమ్మాయి అని 'జవాన్' షూటింగ్ టైమ్‌లో ఆయన నన్ను ఎంతగానో ఆదరించారు. కారులో తీసుకెళ్లి తన స్కూల్, కాలేజ్ అన్నీ చూపించారు కూడా! జవాన్‌లో ఆయనతో కలిసి పనిచేసిన ఆరుగురం 'గుడ్ టు గో, చీఫ్' పేరుతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకున్నాం. అందరం అప్పుడప్పుడూ గ్రూప్ కాల్ చేసుకుంటాం. ఆయన మాతో చాలా సరదాగా మాట్లాడతారు. 'నేను బిగ్‌స్టార్'ని అనే అహం ఆయనలో ఎప్పుడూ కనిపించదు. మనిషికి ఓపిక చాలా అవసరం. కష్టపడితే సరిపోదు. నిదానమే ప్రధానం అంటారు కదా! నా యాటిట్యూడ్ అలాగే ఉంటుంది. అన్నీ మీదేసుకోవడం నాకు నచ్చదు. నా అవసరం ఉందనుకుంటే మాత్రం తక్షణం స్పందిస్తా! కెరీర్ విషయంలో కూడా తెగ హైరానా పడిపోను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంపైనే దృష్టిసారిస్తాను. అందులో మనం విజయవంతం అయితే.. వద్దన్నా అవకాశాలు పలకరిస్తూనే ఉంటాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com